సంపుటి : 1

సంచిక : 2

# సాహితీ స్రవంతి

సాహిత్య పత్రిక

జులై-సెప్టెంబర్, 2009

వెల : రూ. 20



# సి.పి. బ్రౌన్ అకాడమీ పరిచయం

కాలగతిలో అనేక కారణాల వల్ల దేశభాషలు నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురవుతున్న తరుణంలో తెలుగు భాష, సంస్కృతీ వికాసాల్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో హైదరాబాద్‌కు చెందిన అల్ఫా ఫౌండేషన్ అనే రిజిస్టర్డ్ ఛారిటబుల్ సంస్థ సి.పి. బ్రౌన్ అకాడమీని 2007లో స్థాపించింది.

*అకాడమీ ముఖ్య ఉద్దేశ్యాలు :*

- తెలుగు వారి పిల్లలకు తమ భాషా, సాహిత్య, సాంస్కృతిక వారసత్వ వైభవాన్ని తెలియజెప్పి, వారు తెలుగు భాషాజ్ఞానం పెంచుకొనేందుకు సులభమయిన సరళమయిన బోధనాప్రణాళికలు ఏర్పరచడం.
- తెలుగులో మంచి సాహిత్యాన్ని అందించగల రచయితలను మరియు పరిశోధకులను ప్రోత్సహించటం.
- తెలుగు భాషలో ఉన్న పుస్తకాలను, పత్రికలనూ, పరిశోధన గ్రంథాలనూ సేకరించి 'డిజిటైజ్' చేయటం, ఒక బృహద్గ్రంథాలయం ఏర్పరచి, తెలుగు వారందరికీ అందుబాటులోకి తేవటం.

*సలహా మండలి :*

సి.పి. బ్రౌన్ అకాడమీ ఆశయసాధనలో సహకరించేందుకు, ప్రముఖ సాహితీవేత్తలు సభ్యులుగా ఒక సలహామండలి ఏర్పరచటమయినది.

C.P. Brown ACADEMY

104, నిర్మల్ టవర్స్, మెగాసిటీ నెం. 200, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082. ఫోన్ : 040-23423188
email : info@cpbrownacademy.org website :www. cpbrownacademy.org

# సాహితీ స్రవంతి

**సాహిత్య పత్రిక**

సంపుటి : 1 సంచిక : 2

**జులై - సెప్టెంబర్, 2009**

**గౌరవసంపాదకులు**

**ఆవుల మంజులత**



**సలహా మండలి**

ఆచార్య చేకూరి రామారావు

ఆచార్య కోవెల సంపత్కుమారాచార్య

డా॥ అక్కిరాజు రమాపతిరావు

ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి

శ్రీమతి అబ్బూరి ఛాయాదేవి

ఆచార్య జొన్నలగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

శ్రీ మల్లాది హనుమంతరావు



**చందా**

- విడి ప్రతి :రూ. 20 / US $ 6
- సంవత్సర చందా :రూ. 80 / US $ 20

చందా చెక్/డిడి ద్వారా పంపవచ్చు. చిరునామా: సి.పి. బ్రౌన్ అకాడమీ, 104, నిర్మల్ టవర్స్, మెగాసిటీ నెం. 200, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082. ఫోన్ : 040-23423188

Edited, printed and published by E N Murthy on behalf of The Alpha Foundation, C.P. Brown Academy, 104, Nirmal Towers, Megacity No. 200, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad-500 082, India. Printed at ICIT Software Centre Private Ltd. Plot No. 165 & 166(P), Phase-V, IDA, Jeedimetla, Hyderabad - 500055, India.


# సంపాదకీయం

గిడుగు రామమూర్తిగారి జన్మదినమయిన ఆగస్టు 29వ తేదీని తెలుగు భాషాదినోత్సవంగా కొద్దిమంది తెలుగువారు జరుపుకున్నారు. నేటి తెలుగు భాషాస్థితిగతులను పరామర్శించుకోవడం ద్వారా ఆయనను స్మరించుకొన్నారు.

గిడుగు రామమూర్తిగారు బహుముఖ ప్రజ్ఞాశాలి. గొప్ప మానవవాది. వందల సంవత్సరాలపాటు సాహిత్యానికి మాత్రమే పరిమితమై స్థిరరూపం పొందిన తెలుగుభాష ఆధునికావసరాలకు సరిపోదని అన్ని రంగాల్లో వ్యవహార భాషోపయోగాన్ని ఉద్యమరూపంలో నడిపిన ప్రజ్ఞావంతుడుగానే ఆయన ప్రసిద్ధులయ్యారు. కాని ఆయన కేవలం భాషోద్యమకారుడేకాదు, ఈనాటి తరాలకూ ఆదర్శవంతమైన భాషాశాస్త్రజ్ఞుడు, పరిశోధకుడు, సంఘసేవకుడు, ప్రజాస్వామికవాది. గిడుగు రామమూర్తిగారి వ్యక్తిత్వాన్ని, కృషిని ఇప్పటికీ తెలుగువారే సరిగా గుర్తించలేదు. ఈ దృష్టితోనే మొదట్లో తెలికచర్ల వెంకటరత్నం, ఆ తరువాత ఇటీవల చేకూరి రామారావు, ఎన్.ఎస్.రాజు మొదలైనవారు చేసిన కృషివల్ల గిడుగువారి సంపూర్ణసేవ వెలుగులోకి వస్తున్నది. ఇంకా రావలసినదీ ఉన్నది. గిడుగువారు తెలుగు భాషను గురించి ఆధునిక భాషాశాస్త్ర దృష్టితో ఆలోచించిన మొట్టమొదటి తెలుగు భాషా శాస్త్రజ్ఞుడు. డేనియల్ జోన్స్, యెస్పర్సన్ వంటి మేధావులతో ఆ రోజుల్లో ఉత్తరప్రత్యుత్తరాలు నడిపిన అంతర్జాతీయస్థాయి భాషాశాస్త్రవేత్త. వేటూరి ప్రభాకరశాస్త్రి, వేదం, చెళ్ళపిళ్ళ వంటి ఉద్దండ పండితులతో కావ్య భాషా చర్చ నడిపిన పరిశోధకుడు. తెలుగువాళ్ళు ఇంగ్లీషు నేర్వడానికి ప్రత్యక్ష బోధనపద్ధతి ప్రవేశపెట్టి, తెలుగుభాషలో ఇతర శాస్త్రాల బోధనకు ఒకటీ, పత్రికా రచనకు మరొకటీ ఆనాడే పత్రికలు నడిపిన విద్యావేత్త, పత్రికారచయిత. గిడుగువారు చేసిన శాసనపరిష్కరణాంశాలు ఎపిగ్రాఫికా ఇండికావంటి గ్రంథాలకు ఆధారాలయ్యాయి. గిడుగువారు చరిత్రలో మౌలిక పరిశోధకులు. వీటిని మించి ఆయన సవర భాషావేత్త. సవరలకు మాతృభాషలో విద్యాబోధన కోసం ధ్వన్యాత్మక లిపిలో మొదటిసారిగా వాచకాలు, వ్యాకరణ నిఘంటువులు రూపొందించి, సొంత డబ్బుతో వారికి బడులుపెట్టి, వారి విద్యావసరాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన మానవవాది. స్త్రీ పునర్వివాహం కోసం, అస్పృశ్యతనివారణ కోసం కృషిచేసి ఆచరణలో చూపిన సంఘసంస్కర్త. పర్లాకిమిడి ప్రాంతాన్ని ఆంధ్రలో కలపాలని ఉద్యమం నడిపి, ఆ ప్రాంతం ఒరిస్సాలో కలిసినప్పుడు పర్లాకిమిడి నుంచి రాజమండ్రికి నివాసం మార్చిన పట్టుదల ఆయనది. అన్నింటినీమించి, రచనలన్నీ వాడుకభాషలో ఉంటే జనసామాన్యం విద్యపొందుతారని, అదే వ్యవహారభాషోద్యమ లక్ష్యమని చాటిన ప్రజాస్వామ్యవాది. "సౌఖ్యం భాగ్యవంతులకేకాదు, సామాన్యులకూ దక్కాలి. విద్యతోనే సంఘాభివృద్ధి" అని జీవితావసానంలో కూడా స్వాతంత్ర్యానికి పూర్వమే చివరి విన్నపంగా గిడుగు చెప్పారు. ఆ విన్నపమే ఇప్పటి మన రాజ్యాంగ లక్ష్యంకూడా. అటువంటి విశిష్టవ్యక్తి జీవితం, ఆలోచనలూ కృషి మరింతగా వ్యాప్తిచెందాలి. ప్రేరణ కలగజేయాలి. ఆ మహనీయుడి స్మృతికి సాహితీస్రవంతి నివాళులర్పిస్తున్నది.

సాహితీస్రవంతి రెండో సంచిక మీముందు ఉంచాం. ఈ పత్రిక మొదటి సంచికను విద్యావంతులాదరించారు. విషయ ప్రధానంగా ఉండాలనీ, ప్రాచీనసాహిత్యం, భాష, ఆధునిక సాహిత్యం అనే మూడు భాగాలూ ఈ పత్రికలో ఉండాలనీ వీటికితోడు పరిశీలన సౌలభ్యం కోసం అలనాటి భాషాసాహిత్యవ్యాసం, కథానిక, కవితతో పాటు ఇప్పటి కొత్త కథానిక కవితలుండాలని 'సాహితీస్రవంతి' నిర్దేశించుకొన్నది. రాష్ట్రేతరుల లేదా విదేశాంధ్రుల సాహిత్య విశేషాలూ, ఒక సారస్వత ప్రముఖునితో ముఖాముఖి సంభాషణ ఒక పరిశోధన బృహద్వ్యాస సంక్షిప్తి కూడా ప్రతి సంచికలో ఉండాలని భావించుకొన్నది. సహృదయ పాఠకుల సూచనలు సమాదరణీయాలు.

సాహితీసమరాంగణ చక్రవర్తిగా ఆంధ్రుల చరిత్రలో నిలిచిన సమర్థపాలకుడూ సాహిత్యకారుడూ శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేకం పంచశతాబ్దోత్సవ సంవత్సరం ఇది. కనుక ప్రాచీన సాహిత్య భాగంలో ఆయన కాలంనాటి సాహిత్య సాంఘిక విశేషాల పరామర్శ పునర్మూల్యాంకనగా మీముందుకు వచ్చింది.

**ఆవుల మంజులత**
**గౌరవసంపాదకులు**

సాహితీ స్రవంతి

# విషయసూచిక................


| | |
|---|---|
| ❖ ఆముక్తమాల్యద - ఆదర్శ ప్రభుత్వం : ఆచార్య తుమ్మపూడి కోటీశ్వరరావు | 5 |
| ❖ శ్రీకృష్ణదేవరాయలయుగం - స్త్రీల స్థితిగతులు : కాత్యాయనీ విద్మహే | 9 |
| ❖ శ్రీకృష్ణదేవరాయలు : గుత్తి చంద్రశేఖర రెడ్డి | 19 |
| ❖ ఒకేపద్యంలో విద్యావ్యవస్థ - డా॥ గరికిపాటి నరసింహారావు | 25 |
| ❖ 'ప్రేమార్చన' (కవిత) : రాయప్రోలు సుబ్బారావు | 26 |
| ❖ ఊరికె (కవిత) : ఆచార్య ఎన్.గోపి | 27 |
| ❖ బిరుదురాజు రామరాజుగారితో ముఖాముఖి : ఆవుల మంజులత | 28 |
| ❖ నేటి తెనుగుకవిత-కొత్తపోకడలు : శ్రీశ్రీ | 35 |
| ❖ తెలుగు నిఘంటు నిర్మాణం-పాశ్చాత్యుల కృషి : డా॥ కె. రామాంజనేయులు | 38 |
| ❖ 'మమకారం' కథ (తెలుగు) : త్రిపురనేని గోపీచంద్ | 47 |
| ❖ 'మమకారం'- కథ (ఆంగ్లానువాదం) : జి.ఆర్.కె. మూర్తి | 50 |
| ❖ 'గులాబి' కథ : తురగా జానకీరాణి | 54 |
| ❖ తెలుగు సాహిత్యం-ముస్లిముల సేవ : ఆచార్య కె. రుక్నుద్దీన్ | 59 |
| ❖ దళిత కవిత్వం- ఒక యుగచైతన్యం : ఆచార్య ననుమాసస్వామి | 64 |
| ❖ తెలుగు సాహితీవేత్తల పరిచయ గ్రంథం : డా॥ వంగూరి చిట్టెన్‌రాజు | 71 |
| ❖ మలేసియాలో తెలుగు భాష, చరిత్ర, సంస్కృతులు : మదిని సోమనాయుడు | 72 |
| ❖ శ్రీకృష్ణదేవరాయలు - బహుమతి పొందిన పద్యాలు | 74 |
| ❖ పుస్తక సమీక్ష | 77 |





'సాహితీ స్రవంతి'లో ప్రచురించిన రచనలు ఆయా రచయితల అభిప్రాయాలు మాత్రమే. సి.పి. బ్రౌన్ అకాడమీ వాటితో ఏకీభవించనవసరం లేదు.



**సాహితీ స్రవంతి**

సి.పి. బ్రౌన్ అకాడమీ, ది ఆల్ఫా ఫౌండేషన్,
104, నిర్మల్ టవర్స్, మెగాసిటీ-200, ద్వారకాపురి కాలనీ,
పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082. (ఇండియా)